

# మనం

చిత్తూరు | తిరుపతి

శనివారం 28, జూన్ 2025

4 పేజీలు




# కుప్పం విద్యా హబ్‌గా అభివృద్ధి చెందుతుంది

**ద్రావిడ విశ్వవిద్యాలయానికి ఇంజనీరింగ్ కళాశాల మంజూరు**

**ముఖ్యమంత్రికి విశ్వవిద్యాలయం కృతజ్ఞత**





కుప్పం జూన్ 27 మనం న్యూస్: కుప్పం నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రాధాన్యతతో, ద్రావిడ విశ్వవిద్యాలయం పునరుజ్జీవింప ˇబడుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో ద్రావిడ విశ్వవిద్యాలయానికి కొత్తగా ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయడం పట్ల విశ్వవిద్యాలయం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. ఈ విద్యా సంవత్సరంలో నుంచే బి.టెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ సి ఎస్ ఈ మరియు సి ఎస్ ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ %డ% మెషీన్ లెర్నింగ్ కోర్సులతో కళాశాల ప్రారంభం కానుంది. ఒక్కో కోర్సులో 60 సీట్లు కేటాయించబడ్డాయి. ఇది కుప్పం విద్యా రంగానికి సరికొత్త మైలురాయిగా నిలిచే అవకాశం ఉందిఇందులో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయానికి అన్ని విధాలుగా మద్దతు ఇస్తోంది. ఔట్సోర్సింగ్ సిబ్బందికి పెండింగ్ జీతాలుగా మొదటి దశలో రూ.2.86 కోట్లు, రెండవ దశలో రూ.5.2 కోట్లు విడుదల చేయడంతో పాటు, మూడేళ్లపాటు జీత భరోసా కొనసాగించేందుకు అంగీకరించడం విశేషం ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ గారికి, ఉన్నత విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ కోన శశిధర్ గారికి ఏ పి ఎస్ సి హెచ్ ఈ, ఛైర్మన్ ప్రొఫెసర్ మధుమూర్తి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. వీరి సహకారం వల్లే ఈ అభివృద్ధి సాధ్యమైందని పేర్కొంది.

కుప్పం విద్యా హబ్‌గా మారుతున్న ప్రయోజనాలు: కుప్పం నియోజకవర్గంలో ఇప్పటికే ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, పాలిటెక్నిక్, డిగ్రీ మరియు బి.ఎడ్. కళాశాలలు ఉన్నాయి. తాజాగా మంజూరైన ఇంజనీరింగ్ కళాశాలతో కలిపి కుప్పం సమగ్ర విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది.

ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం పేర్కొన్న ప్రయోజనాలు ఇవే:గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన, ఖర్చు తగ్గిన విద్య అందుబాటులోకి రాక. ఉపాధ్యాయులు, సిబ్బంది, మరియు అనుబంధ రంగాల్లో ఉద్యోగావకాశాల వృద్ధి.

స్థానిక ఆర్థిక వ్యవస్థకు బలమైన వృద్ధి (హాస్టళ్లు, ట్రాన్స్‌పోర్ట్, వాణిజ్యాలు వృద్ధి).పరిశోధన, నూతన ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణం.చిత్తూరు జిల్లాలో విద్యా సమన్వయం మెరుగుపడి విద్యా ప్రమాణాలు పెరుగుతాయి.ద్రావిడ విశ్వవిద్యాలయం తదుపరి లక్ష్యంగా, చిత్తూరు జిల్లాలోని యూ జి ,పి జి ,బి ఈ డి కళాశాలలను అనుబంధంగా తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. "కుప్పాన్ని విద్యా కేంద్రముగా తీర్చిదిద్దే దిశగా ముఖ్యమంత్రి గారి సహకారం ఎనలేనిది. విద్యా రంగ పునాదులను బలపరిచే నిర్ణయాలని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎం.దొరస్వామి, రిజిస్ట్రార్ ఆచార్య వి. కిరణ్ కుమార్ మరియు పి ఆర్ ఓ గణేష్ మూర్తి కొనియాడారు.

# రైతులు ప్రభుత్వం ఆదుకుంటోంది



జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్

తిరుపతి కలెక్టరేట్, జూన్ 27 (మనం న్యూస్) జిల్లాలోని తోతాపురి మామిడి రైతులు నష్టపోకుండా అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటోందని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి జిల్లాలో ప్రస్తుతం 8 మామిడి గుజ్జు పరిశ్రమలు, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 43 మామిడి గుజ్జుపరిశ్రమలు ఉన్నాయని, తోతాపురి రకం మామిడికి ప్రభుత్వం ద్వారా ఒక కిలోకి రూ.4 మద్దతు ధర చెల్లించాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా తోతాపురి మామిడి మద్దతు ధర కిలో 12 రూపాయలు మామిడి గుజ్జు పరిశ్రమలు చెల్లించు ధర కిలోకి రూ.8, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రోత్సాహక ధర కిలోకి రూ.4 లు గా నిర్ణయించిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నిర్ణయం ప్రకారం జిల్లాలోని 8 గుజ్జు ఫ్యాక్టరీల దగ్గర, మార్కెట్ యార్డుల దగ్గర, రాంపులు, మండీలు, కలెక్షన్స్ సెంటర్ల దగ్గర రెండు షిఫ్టుల్లో సుమారు 136 మంది అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు.అలాగే జూన్ 7వ తేదీన ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ, రెవిన్యూ, గ్రామవార్డు సచివాలయ శాఖ సిబ్బందితో వాట్సాప్ గ్రూప్ ని ఏర్పాటు చేసి, జూమ్ మీటింగ్ లు నిర్వహిస్తూ అందరి అధికారులను నిరంతరం పర్యవేక్షించే విధంగా జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు. రైతులు సంయమనం పాటించాలని తెలియజేస్తూ ఎక్కడైనా తక్కువ ధరకు మామిడికాయలు తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గుజ్జు పరిశ్రమల యజమానులతో, ర్యాంపు యజమానులతో కూడా సమావేశాలు నిర్వహించి మామిడికి ప్రభుత్వం నిర్దేశించిన ధరకే కొనుగోలు చేయాలని సూచించామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు గుజ్జు పరిశ్రమలకు సుమారు 30 వేల మెట్రిక్ టన్నులు,రాంపులు, మండీల వద్ద సుమారు 25 వేల మెట్రిక్ టన్నుల మామిడి సేకరణ జరిగిందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే ప్రారంభం...!: ఎమ్మెల్యే పులివర్తి నాని

**విద్యా సిగలో ఎడ్యు వ్యాలీ పాఠశాల ఒక నగ అంటూ వెల్లడించిన....పార్టీ మండలాధ్యక్షుడు బెల్లంకొండ మురళి**

**విద్యతో తమ కలలు ను సాకారం చేసుకోండి : జయచంద్రారెడ్డి**





చిన్నగొట్టిగల్లు జూన్ 27మనం న్యూస్: దేశ భవిష్యత్ తరగతి గదులలోనే ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే పులివర్తి నాని భాకారపేటలో నూతనంగా ఆవిర్భావించిన ఎడ్యూ వ్యాలీ ప్రైవేటు పాఠశాలకు ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ విద్యాభివృద్ధిని సాధించినప్పుడే ఏ రంగంలోనైనా అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అందుకోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థలో విప్లవాత్మక సరళీకృత విధానాలకు తెర లేపారన్నారు. పిల్లలు భవిష్యత్ ను ఉజ్వలంగా తీర్చి దిద్దే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం పథకంతో సాధ్యం చేసిందన్నారు.తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు బెల్లంకొండ మురళి మాట్లాడుతూ తమ లక్ష్య సాధన కోసం గ్రామీణ ప్రాంత పిల్లలు , దూర ప్రాంతాలకు వెళ్లి విద్యను అభ్యసించే అవకాశాలు చాలా తక్కువగా ఉండేవన్నారు.కానీ ఇప్పుడు భాకారపేట లో మెరుగైన విద్యా ప్రామాణ్యాలతో నూతనంగా ప్రారంభించబడిన ఎడ్యూ వ్యాలీ పాఠశాల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఒక వరమన్నారు.ఉన్నత లక్ష్యం వైపు పయనించడానికి ప్రారంభించిన ఎడ్యూ వ్యాలీ పాఠశాల, విద్యా వ్యవస్థ సిగకు, ఒక బంగారు నగ వంటిదని ఆయన తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఎడ్యూ వ్యాలీ కరెస్పాండెంట్ జయచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యలను సాదించాలనుకున్న విద్య, ఎడ్యూ వ్యాలీ పాఠశాలతోనే సాధ్యమవుతుందన్నారు.అలాంటి విద్యను సాధించి తమ కలలను సాకారం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం తో ఇంట్లో ఉన్న పిల్లలందరికి అందించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు.ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం తో విద్యార్థుల భవిష్యత్ కు తోడ్పాటు అందించాలని పిల్లలు తల్లిదండ్రులను కోరారు.అనంతరం పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యే పులివర్తి నానికి పూర్ణ కుంబాలతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

### నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్‌లో

# నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు చురుకుగా పని చేయండి

**గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



రాయచోటి, జూన్ 27 మనం న్యూస్: స్వర్ణాంధ్ర విజన్-2047 పకడ్బందీ అమలులో భాగంగా నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకుగా సచివాలయ సిబ్బంది అత్యంత చురుకుగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశించారు శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సుపరిపాలన తొలి అడుగు నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్‌పై ఎంపీడీఓలు తాసిల్దార్లు స్పెషల్ అధికారులతో సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, సిపిఓ డిఆర్డిఏ పిడి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్‌లో భాగంగా నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ లో ప్రభుత్వం నిర్దేశించిన 10 ప్రధాన సూత్రాలతో కార్యాచరణ ప్రణాళికను నిర్దేశించుకుని జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. డేటా మేనేజ్మెంట్ డేటా అనాలసిస్ లో సచివాలయ సిబ్బంది అత్యంత చురుకుగా పనిచేయాలన్నారు ప్రభుత్వా లక్ష్యాలు సాధించేందుకు తపనతో పని చేయాలన్నారు ఇకనుండి

5 లో

# తిరుపతి లో ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

**కూటమి ప్రభుత్వం ఇచ్చిన మేనిఫెస్టో ను గుర్తు చేస్తూ కార్యక్రమం**





కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీ భూమన కరుణాకర్ రెడ్డి, ఎంపీ శ్రీ గురుమూర్తి ఇతర ముఖ్యనేతలుశ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కామెంట్స్.. చంద్రబాబు చేసిన మోసాలు ప్రజలకు గుర్తు చేస్తూ రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం చేపట్టాం బాబు షూరిటీ, మోసం గ్యారంటీ అంటూ కూటమి పాలన సాగుతుందిప్రతి మహిళకు నెలకు 1500, నిరుద్యోగ యువతకు నెలకు 3000, ప్రతి పిల్లవాడికి తల్లికి వందనం కింద 15000 ఇస్తాం అన్నారుఇవన్నీ అధికారం లోకి రాగానే తుంగలోకి తొక్కారుఅబద్ధాన్ని 10 సార్లు చెప్పి నిజం చేసే శక్తి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి లేదు... అది కేవలం చంద్రబాబు సొంతంవైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కోవిడ్ వచ్చినా ఇచ్చిన మాట తప్పలేదుచంద్రబాబు 13 వేల కోట్లు అవసరమైన తల్లికి వందనం కు 8 వేల కోట్లు బడ్జెట్ లో మంజూరు చేశారుఇప్పటి వరకు తల్లికి వందనం కింద 3200 కోట్లు మాత్రమే జమ చేశారుశ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజలకు చంద్రబాబు చేసిన మోసాన్ని గ్రామ స్థాయికి తీసుకుని వెళ్ళాలిప్రతి నియోజకవర్గంలో నాయకులు అందరూ ఈ కార్యక్రమం లో చురుగ్గా పాల్గొనాలి



# జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి

**జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్**

తిరుపతి కలెక్టరేట్, జూన్ 27 (మనం న్యూస్) శుక్రవారం విజయవాడలోని మురళి ఫార్చ్యూన్ హోటల్ నందు జరిగిన జీఎఫ్ఎస్టీ టూరిజం కాంక్లేవ్‌లో తిరుపతి జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్ పాల్గొని తిరుపతి జిల్లా పర్యాటక రంగం గురించి పిపిటి ద్వారా వివరిస్తూ గతేడాది తిరుపతికి టూరిజంలో భాగంగా సుమారుగా 4 కోట్ల మంది విచ్చేయగా అందులో సుమారు 2.6 కోట్ల మంది తిరుమల దర్శనం చేసుకున్నారని తెలిపారు. సెంటిమెంట్ ఎనాలిసిస్ వ్యవస్థ ద్వారా పర్యాటకులు ఎక్కువగా సందర్శిస్తున్న ప్రదేశాలు, వారికి నచ్చిన విషయాలు, అలాగే అభివృద్ధి చేయాల్సిన అంశాలను గుర్తించామన్నారు. ఈ విశ్లేషణ ఆధారంగా పర్యాటక అనుభవాన్ని మరింత మెరుగు పరచేందుకు చర్యలు తీసుకుంటున్నామని, తిరుపతి జిల్లా పర్యాటక రంగంలో అభివృద్ధి చెందుటకు తగినన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదనంగా, వాట్సప్ ఆధారిత సూచనలు, వర్చువల్ రియాలిటీ (విఆర్), ఆల్టర్నేట్ రియాలిటీ (ఏఆర్), ఏఐ వంటి సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అనుభవాలను అందిస్తున్నామని, ఇంటి వద్ద కూర్చొన్న వారు కూడా మన ప్రాంతీయ వారసత్వాన్ని ఈ విధంగా అనుభవించగలుగుతున్నారని తెలిపారు. పర్యాటకుల భద్రత కోసం అత్యవసర ఎస్ఓఎస్ ఫీచర్లను కూడా ప్రవేశపెడుతున్నామని అన్నారు. మన రాష్ట్రం భౌగోళికంగా గొప్ప సంపదను కలిగి ఉందని, ప్రాచీన దేవాలయాలు, కోటలు ముఖ్యమంత్రి మార్గదర్శనంలో ప్రారంభమైన కాలానుగుణ అభివృద్ధి కార్యక్రమాలు దీనికి నిలువెత్తు సాక్ష్యాలని, వీటిని నూతన సాంకేతికతతో సమర్పించేందుకు మేము సంకల్పబద్ధంగా పనిచేస్తున్నామని అన్నారు.



# స్విమ్స్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

**టీటీడీ ఛైర్మన్ కు సిఐటియు నేతల వినతి**

తిరుపతి జూన్ 27 మనం న్యూస్ : స్విమ్స్ కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కై గత అనేక రోజులుగా ఆందోళనలు నిర్వహిస్తున్నారని, స్విమ్స్ యాజమాన్యం సమస్యలు పరిష్కరించకుండా బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్న కారణంగా, టీటీడీ జోక్యం చేసుకొని పరిష్కరించాలని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడుకి సిఐటి యు నేతలు కందారపు మురళి, వేణుగోపాల్, స్విమ్స్ యూనియన్ నేతలు రవి సూరి మారి ముత్తు గోపి వేలు వెంకటేష్ తదితరులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నాటి సాయంత్రం టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు ను సిఐటియు నేతలు తిరుమల కొండపై ఛైర్మన్ అతిథి గృహంలో కలిసి సమస్యలను వివరించారు. కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. శ్రీవారి మెట్టు చిరు వ్యాపారులు 312 రోజులుగా నిరసన దీక్షలు చేస్తున్నారని వారి పట్ల టిటిడి విజిలెన్స్ సిబ్బంది అధికారులు అమానవీయంగా ప్రవర్తిస్తున్నారని వారికి న్యాయం చేయాలని కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు పర్మనెంట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సమయం కేటాయించాలని టిటిడి బోర్డులో ప్రత్యేకంగా చర్చించాలని కందారపు మురళి ఛైర్మన్ బిఆర్ నాయుడు కి విజ్ఞప్తి చేశారు బి.ఆర్ నాయుడు సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.



# తాజ్ హొటల్‌లో ప్రపంచ ఎం ఎస్ ఎం ఈ దినోత్సవం

శ్రీకాళహస్తి, జూన్ 27,మనం న్యూస్: తిరుపతిలో జరిగిన ప్రపంచ ఎం ఎస్ ఎం ఈ దినోత్సవంలో సంబంధిత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ను టిడిపి సీనియర్ నేత తొట్టంబేడు మండల మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ జయచంద్ర నాయుడు కలిశారు.. జిల్లావ్యాప్తంగా నియోజకవర్గాల వారీగా పరిశ్రమలను వికేంద్రీకరించాలని కోరారు.. తద్వారా కార్మికులు వలస వెళ్లే పరిస్థితి లేకుండా స్థానికంగా ఉపాధి పొందే అవకాశం కలుగుతుందన్నారు.. అలాగే స్థానికంగాను అభివృద్ధి జరుగుతుందని మంత్రికి సూచించారు ,ప్రపంచ ఎంఎస్ఎంఇ దినోత్సవాన్ని తిరుపతి తాజ్ హొటల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎంఎస్ఎంఈ,సెర్ప్, ఎన్నారై ఎంపవర్మెంట్ అండ్ రిలేషన్స్ మినిస్టర్ కొండపల్లి శ్రీనివాస్ హాజరయ్యారు.. ఈ సందర్భంగా మంత్రిని టీడీపీ సీనియర్ నేత తొట్టంబేడు మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ జయచంద్ర నాయుడు కలిశారు..




# ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ మొరసనపల్లి కార్యక్రమం

శాంతిపురం మండలం జూన్ 27 మనం న్యూస్: మండల పరిధిలోని మొరసనపల్లి గ్రామపంచాయతీ మొరసనపల్లి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ మొరసనపల్లి కార్యక్రమం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ పీ ఆర్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.గ్రామీణ ప్రాంతాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు విశ్వనాథ నాయుడు పేర్కొన్నారు. పంచాయతీలో మొక్కలు నాటడానికి మొక్కలను మాజీ సర్పంచ్ చెంగప్ప స్వామి,ఖుషి డైరీ, శ్రీరచ్చ డైరీ ప్రొడక్ట్స్, సుగుణ మిల్క్ ప్రొడక్ట్స్, ఎస్ ఎల్ వి టమాటో బండి, కే ఏం టమాటో మార్కెట్, మార్కెట్ రమణ వారు అందించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఏ ఆర్ స్వాతి, సచివాలయ సిబ్బంది,మాజీ ఎంపీపీ ఉదయ్ కుమార్,చంద్ర,రమేష్ ,గోపాల్, నారాయణస్వామి, సుగుణమ్మ పంచాయతీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,మొరసనపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# మలేరియా నివారణా మాసోత్సవాల ర్యాలీ







మదనపల్లి. జూన్ 27మనం న్యూస్: సమాజ భాగస్వామ్యం తోనే దోమ కాటు ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగీ, చికెన్ గున్య,మెదడువాపు జ్వరాలను నియంత్రణ మరియు వ్యాప్తి ని అరికట్టవచ్చు అని మలేరియా మాసోత్సవాలు సందర్భంగా డిప్యూటీహెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మరియు సబ్ యూనిట్ అధికారి కళీలుళ్ళాఖాన్ అన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి వారి ఆదేశాల మేరకు మదనపల్లి మండలం లోని బొమ్మనచెర్వు ప్రాథమిక ఆరోగ్య పరిధిలోని కోళ్ల బైలు సచివాలయం పరిధిలోని బాబు కాలనీ లో ప్రజలకు, పాఠశాల విద్యార్థుల కు మరియు దొంతి వీధి యు. ఓయ్. హెచ్. సి. పరిధిలోని ఇందిరా నగర్ లో ప్రజలకు, విద్యార్థులకు అవగాహనా సదస్సు లు డాక్టర్ సల్మాన్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఈ ఐదు రకాల జ్వరాలు ప్రజారోగ్యానికి ప్రమాదం. ఇటీవలే ప్రభుత్వం మలేరియా వ్యాధిని నోటిఫైయబల్ డిసీస్ గా గుర్తింతించినది. తీవ్ర జ్వరం,చలి,తలనొప్పి,నీరసం,వాంతులు,వికారం,కనుగుడ్లు పక్కకు తిప్పలేకపోవడం,శరీరం పై దద్దులు,రక్తకణాల సంఖ్య తగ్గిపోవడం, కీళ్లనొప్పులు వంటి లక్షణాలు ఈ జ్వరాలలో కనిపిస్తాయి. వ్యాధి లక్షణాల ను బట్టి రక్తపరీక్షలు చేయించుకుని,సకాలంలో చికిత్స పొందితే ప్రాణాపాయం ఉండదు.నివారణా చర్యలు-1.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం 2.చెత్త దిబ్బలు ఊరికి దూరంగా వేసుకోవాలి. 3.పందులను గ్రామానికి 5కి.మీ దూరంగా

# చెవిరెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ.. రోడ్డెక్కిన వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు..!

**కూటమి ప్రభుత్వంపై నల్ల జెండాలతో నిరసన**

**రెడ్‌బుక్ రాజ్యాంగం వద్దు అంటూ నినాదాలు**

**ప్రజాస్వామ్యంను కాపాడాలని వేడుకోలు**

**భారీగా తరలి వచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలు**



తిరుపతి రూరల్ 27 మనం న్యూస్:చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ.. వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు రోడ్డెక్కారు.. చెవిరెడ్డి కుటుంబంపై రాజకీయ కక్షలు తగదు అంటూ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నల్ల జెండాలు చేతబట్టుకుని నిరసన తెలిపారు.. అంబేద్కర్ రాజ్యాంగం ముద్దు.. రెడ్ బుక్ రాజ్యాంగం వద్దు అని పెద్ద ఎత్తున నినాదాలతో హెూరెత్తించారు.. అన్ని రాజకీయ పార్టీల నేతలు, ప్రజాస్వామ్య పరిరక్షకులు అందరూ ఏకమై ఏపీలో కనమరుగవుతున్న అంబేద్కర్ రాజ్యాంగ పరిరక్షణకు పోరాటం చేయాలని వేడుకున్నారు.

రామచంద్రాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు నిరసన చేపట్టారు. పచ్చికాపల్లం, తిరుపతి మార్గంలోని రామచంద్రాపురం కూడలిలో కొంత సేపు నిరసన వ్యక్తం చేసిన వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు కూటమి ప్రభుత్వం చేస్తున్న కక్షసాధింపు చర్యలను ఎండగట్టారు. చంద్రబాబు పరిపాలన దృతరాష్ట్రుని పాలనా వుందంటూ ఎద్దేవా చేశారు. బాబుపాలనలో ప్రశ్నించే గొంతుకలను నులిమేస్తున్నారని, ప్రజాస్వామ్యం కనుమరుగవుతోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో నిర్లక్ష్యం చూపుతూ ప్రతిపక్షపార్టీ నేతలపై కక్షలు సాధిస్తున్నారన్నారు. రాజకీయ కక్షలతో రక్తపాతం సృష్టిస్తూ పోలీసులచేత అక్రమ కేసులు పెట్టించి వేదింపులకు గురిచేస్తున్నారన్నారు. అలాంటి చర్యలు భవిష్యత్తు తరాలకు మంచిది కాదని హెచ్చరించారు.

**చెవిరెడ్డి కుటుంబం వెంటే మేమంతా..**

కష్టమంటే అరక్షణం ఆలస్యం చేయకుండా పరుగెత్తుకుని వచ్చే చెవిరెడ్డికి కష్టం వచ్చింది.. ఆయన కుటుంబాన్ని టార్గెట్ చేసుకున్న కూటమి ప్రభుత్వంపై పోరాటానికి మేము అంతా సిద్ధంగానే వున్నాం. చెవిరెడ్డి కుటుంబానికి అండగా నిలబడటమే కాదు కూటమి ప్రభుత్వ కుట్రలను భగ్నం చేయడానికి చేయి, చేయి కలిపి ముందుకు వస్తున్నామని పార్టీ నేతలు, కార్యకర్తలు స్పష్టం చేశారు. భగవంతుని సేవలో నిత్యం తరించే చెవిరెడ్డిపై అక్రమ కేసులు పెట్టిన పోలీసులకు తగిన రీతిలో ఆ దేవుడు శిక్ష విధిస్తారని, ప్రజాస్వామ్య బద్ధంగా తాము పోరాటాలు చేస్తుంటామన్నారు. చెవిరెడ్డి బయటకు వచ్చేంత వరకు తమ పోరాటాలు ఆపేది లేదని స్పష్టం చేశారు. చెవిరెడ్డి కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం పెడుతున్న బాధలను, అక్రమ అరెస్టులను చంద్రగిరి ప్రజలు గమనిస్తున్నారని, వారికి సమయం వచ్చినపుడు తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గంలోని పాకాల, చంద్రగిరి, చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం, తిరుపతి రూరల్, రామచంద్రాపురం మండలాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ నేతలు, కార్యకర్తలు తరలివచ్చారు.

# కూటమి ప్రభుత్వ వైఫల్యాలు ఇంటింటికీ తీసుకు వెళ్లాలి

**మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ సూచన**




రాయచోటి, జూన్ 27,మనం న్యూస్: రాయచోటిలో వైసిపి సమన్వయకర్తలు, కో ఆర్డినేటర్ల సమావేశంలో పాల్గొన్న నిస్సార్ అహమ్మద్ కూటమి ప్రభుత్వం పాలన గాలికి వదిలేసిందని, ఇచ్చిన హామీలు విస్మరించి ఐదు కోట్ల మంది ప్రజలకు చేసిన మోసాన్ని ప్రజల ముందు వుంచాలని, స్దానిక సంస్థల ఎన్నికలలో ఒట్లు కోసం వెళ్ళే కూటమి నాయకులను ప్రజలు చీకొట్టడానికి ఇది సరైన వేదిక అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లె సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ పేరుతో చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలకు గుర్తుకు చేస్తూ నిర్వహించే కార్యక్రమం పైన అన్నమయ్య జిల్లా రాయచోటిలో నియోజకవర్గ సమన్వయకర్తలు, కో ఆర్డినెటర్ల సదస్సులో నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు. మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఈ కార్యక్రమంలో నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రతి వైసిపి నాయకుడు, కార్యకర్త పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం పాలన గాలికి వదిలేసిందని, ఇచ్చిన హామీలు విస్మరించి ఐదు కోట్ల మంది ప్రజలకు చేసిన మోసాన్ని ప్రజల ముందు వుంచాలని, స్దానిక సంస్థల ఎన్నికలలో ఒట్లు కోసం వెళ్ళే కూటమి నాయకులను ప్రజలు చీకొట్టడానికి ఇది సరైన కార్యక్రమం అన్నారు. చంద్రబాబునాయుడు 5 కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి ప్రజలను వెన్నుపోటు పొడిచారని విమర్శలు గుప్పించారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏడాది కాలంలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని అన్నారు. మంచి ప్రభుత్వం అంటూ ప్రజలను మోసం చేస్తున్నారనే విషయాన్ని ప్రజలు గ్రహించే విధంగా ప్రతి గ్రామంలో సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కూటమి పాలనలో మామిడి, టమోటా రైతుల దుస్థితి దారుణంగా ఉందని, ధరలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తోతపూరి మామిడి రకం రోడ్లపక్కన పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ 2.0 లో కార్యకర్తలకు పెద్దపీట వేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా బధిర వికలాంగుల దినోత్సవం

**హెలెన్ కెల్లర్ 145 వ జయంతి సందర్భంగా దివ్యాంగులకు పులివెందుల డిఎస్పి, అవోపా చేయూత**

**దివ్యాంగులకు దశాదిశానిర్దేశం చూపిన దార్శనికురాలు హెలెన్ కెల్లర్**

**౨ రూరల్ సి ఐ ఎన్.వెంకటరమణ**



సర్వేంద్రియానం నయనం ప్రధానం అంటారు, అటువంటి ప్రధానమైన కళ్లు లేకపోయినా, భావవ్యక్తీకరణకు ముఖ్యమైన మాట,వినికిడిశక్తి లోపించినప్పటికీ, బహుళ వైకల్యాన్ని అధిగమించి, తనజీవితాన్ని వికలాంగులసేవకు అంకితంచేసి, ప్రపంచంలోని ఎన్నోకోట్ల మంది దివ్యాంగులకు స్ఫూర్తిప్రదాతగా నిలిచి, బధిరులకు ఉపయోగపడే సైన్ లాంగ్వేజ్ (సైగలభాష) ను ఆవిష్కరించి, ఎందరో అభాగ్యుల జీవితాలలో వెలుగులు ప్రసాదించిన హెలెన్ కెల్లర్ చిరస్మరణీయురాలని, ఆమె దార్శనికతను స్ఫూర్తిగాతీసుకుని, దివ్యాంగులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, వైకల్యం శారీకమైనదేనని, మానసికంగా దృఢంగా ఉన్నవారు తమ వైకల్యాన్ని అధిగమించి జీవితంలో విజేతలుగా నిలుస్తారని పులివెందుల రూరల్ సీఐ ఎన్. వెంకటరమణ పేర్కొన్నారు. బధిర వికలాంగుల ఆశాజ్యోతి హెలెన్ కెల్లర్ 145 వ జయంతిని పురస్కరించుకుని, పట్టణంలోని ముద్దనూరురోడ్డులోఉన్న వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవొపా) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రూరల్ సి ఐ, అవోపా సభ్యులతో కలిసి హెలెన్ కెల్లర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులు అర్పించి, హెలెన్ జన్మదిన కేక్ కట్ చేసి దివ్యాంగులకు అందించారు. అనంతరం పులివెందుల డిఎస్పి మురళి నాయక్ ఆర్థిక సహకారంతో అందజేసిన దుస్తులను 30 మంది వికలాంగులకు పంపిణీ చేశారు. అదేవిధంగా అవోపా సేవాసంస్థ వారు అందజేసిన వాటర్ క్యాన్లను 20 మంది దివ్యాంగులకు సీఐ చేతుల మీదుగా పంపిణీ చేశారు. బధిర దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యా%శీ%గులకు చేయూతనిచ్చిన డిఎస్పి మురళినాయక్, అవోపా సంస్థ సభ్యులను వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డా" ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి అభినందించారు

ఈ కార్యక్రమంలో అవోపా రాష్ట్ర కార్యదర్శి మేడా సాయిబాబా, పులివెందుల శాఖ అధ్యక్షులు మేడ%శీ% దినేష్ గుప్తా, వాసవి క్లబ్ అధ్యక్షులు రొట్టెల వినోద్ కుమార్, అవోపా కార్యవర్గ సభ్యులు సత్యసాయి సుబ్రహ్మణ్యం, పద్మనాభయ్య, ఉమామహేష్ హరిబాబు, ఆర్. సుబ్రహ్మణ%శీ%, వికలాంగులసంఘ నాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, ఆర్. వెంకటసుబ్బయ్య, శీలం సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చెవిరెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ.. ఆర్సీపురంలో వైఎస్ఆర్సిపి ధర్నా

**ఆరు మండలాల నుండి ఆర్ సి పురానికి తరలి వచ్చిన నాయకులు**

**ఆర్ సి పురం నాయకులు అరెస్టుల భయంతో వెనకడుగు.**



రామచంద్రపురం: చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ.. వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు ఆర్ సి పురం లో ధర్నా నిర్వహించారు. శుక్రవారం నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి నాయకులు ఆర్ సి పురానికి తరలివచ్చారు. రామచంద్రపురం కూడలి వద్ద నిరసన తెలిపేందుకు సిద్ధమయ్యారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినత పత్రాన్ని సమర్పించారు. కానీ ఆర్సిపురం పోలీసులు నిరసన ఆందోళన, ధర్నాకు పోలీసులు అనుమతులు లేవని, నిరసన తెలియజేస్తే తీసుకుంటామని పోలీసులు హెచ్చరించడంతో ఆర్సీపురం మండల వైసిపి నాయకులు నిరసనలో పాల్గొనేందుకు ముందుకు రాకుండా..... వెనక తొక్కులు తొక్కి.... పోలీసుల ఆదేశాలకు భయభ్రాంతులకు గురయ్యారు. ఇతర మండలాల నాయకులు ధైర్యం చేసి రోడ్డెక్కి నిరసనకు కూర్చోవడంతో తర్వాత మెల్లమెల్లగా ఆర్సీపురం నాయకులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. చెవిరెడ్డి కుటుంబంపై రాజకీయ కక్షలు తగదు అంటూ.... రాష్ట్రంలో భారత రాజ్యాంగాన్ని అమలు చేయాలని వైసిపి నాయకులు డిమాండ్ చేశారు. చెవిరెడ్డి కుటుంబానికి మేమంతా అండగా ఉంటాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో దామినేటి కేశవులు, చిన్ని యాదవ్, చంద్రమోహన్ రెడ్డి, మాధవరెడ్డి, చంద్రారెడ్డి, ఎంపీపీ ఏవి బ్రహ్మానంద రెడ్డి యశ్వంత్ రెడ్డి, టీ గిరిధర్ రెడ్డి, భాస్కర్ యాదవ్, పుష్పకాంత రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## అబూ హురేరా మసీదులో ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్న నిస్సార్ అహమ్మద్





మదనపల్లె, జూన్ 27,మనం న్యూస్: స్దానిక ముస్లింల ఆహ్వానం మేరకు కోళ్ళబైలు అబూ హురేరా మసీదులో మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్దానిక ముస్లింలతో కలిసి ప్రార్ధనలు నిర్వహించడం జరిగింది. పెద్ద సంఖ్యలో ముస్లింలు హజరై నిస్సార్ అహమ్మద్ కు స్వాగతం పలికారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో విచ్చేసి నిస్సార్ అహమ్మద్ ను కలిసారు. కోళ్ళబైలు వైసిపి నాయకులు, స్థానికులతో సమావేశమై పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. నిస్సార్ అహమ్మద్ తోపాటు ముతవల్లి బవాజాన్, రియాజ్, మస్తాన్, వలి, ఇంతియాజ్, ఖాదర్ బాషా, జలాల్, యూనస్, సాదిక్, జబివుల్లా, ఇర్ఫాన్, ఖిజార్ ఖాన్, యాసిన్, అబ్దుల్లా మసీదు కమిటీ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


## విద్యుత్ శాఖ అధికారులకు కాసులు కురిపిస్తున్న రాజీవ్ నగర్



శ్రీకాళహస్తి జూన్ 27, మనం న్యూస్, శ్రీకాళహస్తి పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీ విద్యుత్ శాఖ అధికారులకు కాసులు కురిపిస్తుంది. రాజీవ్ నగర్ కాలనీ లైన్ ఇన్స్పెక్టర్, లైన్మెన్ లు విద్యుత్ శాఖ ఎస్టిమేషన్ లేకుండానే విద్యుత్ స్తంభాలు, లైన్లను ఏర్పాటు చేస్తూ కన్స్యూమర్స్ దగ్గర లక్షలు గడిస్తున్నారు. గత కొంతకాలంగా విద్యుత్ శాఖ అధికారులు సర్వీసులు మంజూరు చేస్తున్నారు. అందులో భాగంగా పోల్స్ సర్వీస్ లైన్ అందుబాటులో లేకపోవడంతో లైన్ ఇన్స్పెక్టర్ లైన్ మాన్ లకు అవకాశం దొరికింది. దీంతో ఒక్కొక్క సర్వీస్ ఫోన్, లైన్ లాగాలన్న ఒక్కసారి సర్వీస్కు 30 నుంచి 40 వేల వరకు ముట్ట చెప్పాల్సి వస్తుందాని లబ్ధిదారులు వాపోతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ స్తంభాలు సర్వీస్ లైన్ లాగాలన్న ఉన్నతాధికారుల పర్మిషన్ ఎస్టిమేషన్ తీసుకోవాలి. మామూలు మత్తులో కొంతమంది అధికారులు ఎస్టిమేషన్ లేకుండానే విద్యుత్ స్తంభాలు సర్వీస్ రెయిన్ లాగుతున్నారు. దీనిపై విద్యుత్ శాఖ అధికారి (ఏఈ) శివప్రసాద్ ను వివరణ కోరగా నేను వచ్చే ఆరు నెలలు అవుతుంది నా పర్మిషన్ లేకుండా ఎక్కడ ఏమి జరగలేదని ఆయన చెబుతున్నారు. గత 15 నుంచి 20 రోజుల లోపల విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి సర్వీస్ లైన్ లాగా రెడ్డి ఇదేమిటని మీడియా ప్రతిరోజు అడగ్గా మీరు వచ్చి ఏరియా ఎక్కడో చూపిస్తే మేము తగు చర్యలు తీసుకుంటామని చెప్పడం. విద్యుత్ శాఖ అధికారికి అందులో ఏఈ స్థాయి అధికారికి మేము చూపిస్తే ఆయన చర్యలు తీసుకోవడం అనడం చాలా విడ్డూరంగా ఉంది. అంటే ఆ అధికారి ఏ విధంగా విధులు నిర్వహిస్తున్నారు ఉన్నతాధికారులకే తెలియాలి. దీనిపై విచారణ జరిపి మామూలు మత్తులో తూగుతున్న విద్యుత్ శాఖ సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## కొత్త కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం






చిత్తూరు అపోలో యూనిర్శిటీలోని డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి నాలెడ్జ్ సెంటర్‌లో నూతన కంప్యూటర్ ల్యాబ్‌ను శుక్రవారం వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూనిర్శిటీలో సాంకేతిక విద్యను మరింత మెరుగుపరచడం, విద్యార్థులకు ఆధునాతన సాంకేతికతను అందించడంలో ఈ ల్యాబ్ కొత్త ఆధ్యాయనానికి నాంది పలుకుతుందని చెప్పారు. ఈ ల్యాబ్‌లో అత్యాధునిక కంప్యూటర్లు, హై-స్పీడ్ ఇంటర్నెట్, ఇతర అవసరమైన ఉపకరణాలు ఉన్నాయని, విద్యార్థులు తమ ప్రాజెక్టులు, అసైన్‌మెంట్లు, పరిశోధనలకు ఈ ల్యాబ్ ఉపయోగపడుతుందన్నారు. యూనిర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పోతురాజు మాట్లాడుతూ ఈ కంప్యూటర్ ల్యాబ్ కేవలం హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ గురించి మాత్రమే కాకుండా, మెరుగైన ప్రపంచాన్ని సృష్టించడానికి, విద్యార్థులు నైపుణ్యం కలిగిన నిపుణులుగా ఎదగడానికి దోహదపడుతుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ డాక్టర్ డి.జగదీశన్, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ డాక్టర్ కె.భాస్కర్‌రెడ్డి, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ డాక్టర్ రామయ్య ఇటుమల్ల, విభాగాధిపతులు, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు, అధ్యాపకులు, డిప్యూటీ జనరల్ మేనేజర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు,

## మనుషులపై ఆవులు దాడి చేస్తున్నది తిరుపతిలో కాదు

**కమిషనర్ ఎన్.మౌర్య**

మనుషులపై ఆవులు దాడి చేస్తున్నట్లు సోషల్ మీడియా లో ప్రచారం అవుతున్నది తిరుపతిలో కాదని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఓ వ్యక్తిపై ఆవు దాడి చేస్తున్నట్లు శుక్రవారం ఉదయం నుండి సోషల్ మీడియాలో ప్రసారం అవుతోందని తెలిపారు. ఈ వీడియోపై వివరాలు సేకరించగా మహారాష్ట్ర లోని నాసిక్ లో జరిగిందని తెలిసింది. సోషల్ మీడియాలో తిరుపతి నీ ట్యాగ్ చేయడంతో ఇలా.ప్రసారం అవుతోందని తెలిపారు. నగరపాలక సంస్థ వెటర్నరీ డాక్టర్ నాగేంద్ర ఆధ్వర్యంలో అనునిత్యం నగరంలో తిరుగుతూ ఆవులు, కుక్కలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు నమ్మవద్దని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## బోయకొండ గంగమ్మకు రాహుకాల అభిషేకం



చౌడేపల్లి జూన్ 27 మనం న్యూస్: శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో అమ్మవారికి శుక్రవారం రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు ఉదయాన్నే వేద పండితులు అర్చకులు ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకం నిర్వహించారు రాహుకాల సమయంలో అభిషేకంతో పాటు గంగమ్మను వివిధ పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తులను దివ్యదర్శనానికి క్యూలైన్ల ద్వారా పంపించారు వీరితోపాటు రాహుకాల అభిషేకము నందు దంపతులు పాల్గొన్నారు అనంతరం పాత కళ్యాణ కట్ట వద్ద భక్తులకు ఉచిత అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అర్చక అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.



## ప్రశాంతంగా వార్డు కార్యదర్శుల బదిలీల కౌన్సిలింగ్




చిత్తూరు : ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో వార్డు కార్యదర్శుల బదిలీల కౌన్సిలింగ్ ప్రక్రియ శుక్రవారం ప్రశాంతంగా సాగింది. చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన వార్డు కార్యదర్శుల బదిలీల ప్రక్రియ నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్ పర్యవేక్షించారు. గ్రామ, వార్డు సచివాలయ శాఖ జారీచేసిన ఉత్తర్వులు, బదిలీల మార్గదర్శకాలపై కమిషనర్ అవగాహన కల్పించారు. శుక్రవారం చిత్తూరు ఉమ్మడి జిల్లా పరిధిలో చిత్తూరు, తిరుపతి నగరపాలక సంస్థలు, మదనపల్లి, పుంగనూరు, పలమనేరు, కుప్పం, శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి పురపాలక సంఘాల పరిధిలో ఐదేళ్లు పూర్తి చేసుకున్న, బదిలీల కోసం ఆప్షన్ నమోదు చేసిన వార్డు కార్యదర్శులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సెలింగ్ ప్రక్రియకు వార్డు అడ్మిన్ కార్యదర్శులు - 153 మంది, వార్డు అమినిటీ కార్యదర్శులు -178, వార్డు ప్లానింగ్ కార్యదర్శులు - 143 మంది చొప్పున మొత్తం 474 మంది హాజరయ్యారు. కౌన్సిలింగ్ కార్యక్రమానికి తిరుపతి అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ రెడ్డి, చిత్తూరు సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, పురపాలక సంఘాల కమిషనర్లు, అధికారులు పాల్గొన్నారు.

## ఇంటింటా సత్తా సేకరణ కార్యక్రమం



వెదురు కుప్పం. మనం న్యూస్ జూన్ 27 :వెదురుకుప్పం మండలంలోని పచ్చికాపల్లం, నల్లవెంగనపల్లి పంచాయితీలలో జరుగుతున్న ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమంను జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు గారు తనిఖీ చేయడం జరిగింది. ఈ సంధర్బంగా జిల్లా పంచాయతీ అధికారి వారు మాట్లాడుతూ జిల్లా లోని ప్రతి మండలంలో కొన్ని పంచాయితీలను ఐవిఆర్ఎస్ పంచాయితీలుగా ఎంపిక చేసి వాటి పరిధిలో నిత్యం జరుగుతున్న రోజువారీ ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమంను పరిశీలించడం జరుగుతోంధని తెలియజేసారు. ఆ తరువాత ఎంపీడీఓ ఆఫీస్ లో ఎంపీడీఓ, పంచాయితీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ లతో సమావేశం నిర్వహించి పారిశుధ్యం, ఇంటింటికీ చెత్త సేకరణ, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ క్లీనింగ్ కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించవలసిందిగా పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంధి పాల్గొనడం జరిగింది.

## అనధికారికంగా పోలీస్, ప్రెస్ స్టిక్కర్లు కలిగిన వాహనాలపై కేసులు నమోదు.




శ్రీకాళహస్తి జూన్ 27, మనం న్యూస్, అనధికారికంగా పోలీస్, ప్రెస్ స్టిక్కర్లను వాహనాలపై వేసుకుంటే చర్యలు తప్పవని శ్రీకాళహస్తి ట్రాఫిక్ ఎస్ఐ సిహెచ్ గోవింద్ అన్నారు. గురువారం ఒకటవ పట్టణ సీఐ గోపి ఆదేశాల మేరకు పట్టణంలోని పలుచోట్ల పోలీస్, ప్రెస్, ష్టిక్కర్లు కలిగిన వాహనాలపై కేసులు నమోదు చేసి వారి చేత స్టిక్కర్లను తొలగి%శీ%చారు. అనంతరం ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. పోలీస్, ప్రెస్ విధులకు సంబంధం లేని వారు ఇలా స్టిక్కర్లు వేసుకుంటే చట్ట ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ వెంకటేష్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో తెలంగాణ రాజభవన్ కోఆర్డినేటర్ ప్రద్యుమ్న



శ్రీకాళహస్తి జూన్ 27 మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రాజభవన్ కోఆర్డినేటర్ ప్రద్యుమ్న, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సంఘం రాష్ట్ర నాయకులు ఉదయ్ కుమార్, నారాయణరావు, ఆంజనేయులు, శివశంకర్, దర్శించుకున్నారు వీరికి శ్రీకాళహస్తి నియోజక వర్గ సిపిఐ కార్యదర్శి జనమాల గురవయ్య ఆధ్వర్యంలో వారి మిత్రులు, వారికి ఘనంగా స్వాగతం పలికి స్వామి అమ్మవార్ల దర్శనం చేయించారు అనంతరం తీర్థ ప్రసాదాలు, దుశ్శాలవాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి రోడ్ల గోపి,గుండాల బాబు, సుధీర్, ప్రసన్న కుమార్, చారుశీల, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాక వినాయక స్వామిని దర్శించుకున్న రాష్ట్ర చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) జయలక్ష్మి



చిత్తూరు జిల్లా కాణిపాకం మనం న్యూస్ జూన్ 27:చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ ( సి సి ఎల్ ఏ ) జయలక్ష్మి , ఐఏఎస్ దర్శించుకున్నారు.వీరికి దేవస్థానం ఈవో పెంచల కిషోర్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఐరాల ఎమ్మార్వో లోకేశ్వరి, డీటీ మహేష్, సూపర్డెంట్ కోదండపాణి, తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనే క్యాన్సరుకు మందు



**బిఎన్ కండ్రిగ వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి**

**స్విమ్స్ ఆధ్వర్యంలో ఎన్పి కోట, ఆళత్తూరు గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్**



జీవనశైలిలో మార్పులు చేసుకోవడం, క్యాన్సర్ పట్ల ప్రాథమిక అవగాహన కలిగి ఉండడం ద్వారా వ్యాధి బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చని బిఎన్ కండ్రిగ వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి తెలిపారు. టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో శుక్రవారం బిఎన్ కండ్రిగ పిహెచ్ సి పరిధిలోని ఎన్పి కోట, ఆళత్తూరు గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. బిఎన్.కండ్రిగ పిహెచ్ సి పరిధిలో జూన్ 30న గాజుల పెళ్లూరు, పుత్తేరి.స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో వైద్యాధికారి డాక్టర్ ఉదయకుమార్, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హరిత, డాక్టర్ చైతన్య భాను, సర్పంచులు ఎ.విద్యానాథరెడ్డి, పి.చంద్రారెడ్డి, కార్యదర్శులు జి.రవికుమార్, పెంచలయ్య, సిహెచ్ వోలు వెంకటేశ్వర్లు, ఎం.అనూష, టి.సుప్రజ, ఏఎన్ఎంలు పి.గౌరి, ఎన్.కుసుమ కుమారి, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పాండవ ఉత్సవ మూర్తులకు నగరఉత్సవం



**తిరునాళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి: ఈవో బాపిరెడ్డి**






శ్రీకాళహస్తి జూన్ 27 మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి వార్షిక తిరునాళ్ళు శుక్రవారం నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి ఆలయంలోని ద్రౌపతి సమేత పాండవ ఉత్సవమూర్తులను నగరోత్సవం నిర్వహించి శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల గుడి లోనికి పాండవ ఉత్సవమూర్తిలలో ఆలయంలో చేర్చి పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణ అధికారి టి బాపి రెడ్డి మాట్లాడుతూ శుక్రవారం నుంచి జరగనున్న ధర్మరాజుల తిరునాళ్లు కు అన్ని ఏర్పాట్లు చేసామన్నారు జూలై ఆరో తేదీ అగ్నిగుండం మహోత్సవం సందర్భంగా అగ్నిగుండం తొక్కే భక్తులు దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేస్తామన్నారు ఎటువంటి తొక్కిసలాటకు అవకాశం లేకుండా తగు చర్యలు చేపట్టామన్నారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు అనుబంధంగా ఉన్న ఈ ఆలయంలో ఉత్సవాలకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు చేస్తున్నారు. 27 పాండవ జననం, 28 విద్యాభ్యాసం, 29 హిడింబాసుర వధ, 30 తేదీ మత్స్య యంత్ర చేదనం, జులై 1 ద్రౌపదీ కళ్యాణము, 2వ తేదీ రాజసూయ యాగం, మూడవ తేదీ ద్రౌపతి వస్త్రాపహరణం, నాలుగో తేదీ అర్జున తపస్సు, 5వ తేదీ ఉత్తర గోగ్రహణం, ఆరో తేదీ దుర్యోధన, దుశ్శాసన వధ, అగ్నిగుండం మహోత్సవం కార్యక్రమాలు జరుగుతాయి. ఎనిమిదో తేదీ కుంభం, 9వ తేదీ పార్వేట కార్యక్రమాలు నిర్వహిస్తారు. అర్జున తపసు, అగ్నిగుండం ఉత్సవాలకు వేలాదిమంది భక్తులు విచ్చేస్తారు. అందుకోసం దేవస్థానం అధికారులు. ఏర్పాటు చేస్తున్నారు.

# శ్రీసిటీ-ఐసాన్ పరిశ్రమ వితరణతో నిర్మించిన విద్యావసతుల ప్రారంభం

శ్రీసిటీ, జూన్ 27, 2025:శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో కార్పొరేట్ సామాజిక బాధ్యతలో (సీఎస్ఆర్) భాగంగా శ్రీసిటీలోని జపాన్ పరిశ్రమ ఐసాన్ ఆటో పార్ట్స్ ఇండియా సుమారు 18.80 లక్షలతో నిర్మించిన వివిధ విద్యా వసతులను ఐసాన్ మేనేజింగ్ డైరెక్టర్ యసనోరి సకావే, శ్రీసిటీ డైరక్టర్ (సీఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ విద్యా వసతులలో సూళూరుపేట ప్రభుత్వ బాలికల హైస్కూల్ లో 6.50 లక్షల ఖర్చుతో అదనపు మరుగుదొడ్లు, వంట గది నిర్మాణం, సత్యవేడు మండలం రామచంద్రపురం గ్రామంలో 12.30 లక్షల వ్యయంతో నూతన అంగన్వాడీ భవనం నిర్మించారు.





ఈ సందర్భంగా ఐసాన్ మేనేజింగ్ డైరెక్టర్ యసనోరి సకాయి మాట్లాడుతూ విద్యా వసతుల కోసం సీఎస్ఆర్ కార్యక్రమాలు చేపట్టడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈ తరహా మరిన్ని విద్యాభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యులు అవుతామనని చెప్పారు. ఐసాన్ పరిశ్రమ సీఎస్ఆర్ చొరవను ప్రశంసించిన నిరీషా సన్నారెడ్డి, విద్య, ఆరోగ్య సంరక్షణ మౌళిక సదుపాయాలను బలోపేతం చేయడంలో శ్రీసిటీ ఫౌండేషన్ నిబద్ధతను పునరుద్ఘాటించారు. విద్యార్థులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చదువుల్లో రాణించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఐసాన్ పరిశ్రమ ప్లాంట్ హెడ్ యూచి టొమిట, హెచ్ఆర్ జనరల్ మేనేజర్ గోపాల్, ప్రొడక్షన్ కోఆర్డినేటర్ తోషిహిరో సనా, మ్యానుఫ్యాక్చరింగ్ డిజిఎం దేవనాథన్, శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ సురేంద్ర కుమార్ పాల్గొన్నారు. 600 పైచిలుకు విద్యార్థునిలున్న సూళూరుపేట హైస్కూల్లో గతంలో 12 మరుగుదొడ్లు మాత్రమే ఉండేవి. అవి సరిపోక పిల్లలు ఇబ్బందులకు గురయ్యేవారు. అలాగే రామచంద్రాపురంలో గతంలో ఒకే భవనంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ తరగతులు నిర్వహించేవారు. విద్యార్థుల సంఖ్య పెరగడంతో స్థలాభావం ఏర్పడింది. నూతన వసతుల ఏర్పాటుతో ఈ సమస్యలకు పరిష్కారం లభించింది. విద్యా వసతుల పట్ల స్కూల్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేశారు. శ్రీసిటీ ఫౌండేషన్ మరియు ఐసాన్ కంపెనీ యాజమాన్యానికి హృదయపూర్వక కృత్ఙతలు తెలిపారు.

# శ్రీ లక్ష్మీ వారాహి అలంకరణలో భక్తులకు దర్శనం

**భక్తులతో కటికటిలాడిన శ్రీ శక్తి పీఠం.**

**అంగరంగ వైభవంగా శ్రీ వరాహి అమ్మ వారి నవరాత్రి ఉత్సవాలు.**





రామచంద్రపురం: మండలంలోని రాయల చెరువు కట్ట సమీపంలో వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు శ్రీ వారాహీ దేవి నవరాత్రుల ఉత్సవాలలో శుక్రవారం శ్రీ లక్ష్మీ వారాహి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ వారాహి దేవి నవరాత్రి బ్రహ్మోత్సవాలు కుర్తాళం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్దేశ్వరానందభారతీ మహాస్వామి, శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామిలు ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి.ఉదయం పంచామృత అభిషేకం నిర్వహించి, పట్టు వస్త్రాలు, బంగారుఆభరణాలు, వివిధ పుష్పాలతో విశేషంగా అలంకరించారు. మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు, ఓం శక్తి నామ స్మరణల నడుమ ప్రత్యేక పూజలు హొమాలు నిర్వహించారు. అనంతరంశ్రీ లక్ష్మీవారాహీ దేవికి దర్బారు సేవ నిర్వహించారు. రెండవ రోజు 8000 మంది భక్తులతో అమ్మవారి ఆలయం కిటకిటలాడింది. భక్తులు శ్రీవారాహి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ శక్తి పీఠం నిర్వాహకులు

భక్తులందరికీ అమ్మవారి తీర్థప్రసాదాలు, పసుపు, కుంకుమ, బొందారాలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహకులు శ్రీకాంత్, ప్రసాద్, సుధారాణి భక్తులు పాల్గొన్నారు.

# ఉద్యమాల రూపశిల్పి బొజ్జా తారకం



తిరుపతి జూన్ 27 మనం న్యూస్ : ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో దళిత ఆదివాసీ,ఇతర పేద వర్గాలపై దాడులు, అత్యాచారాలు జరిగినప్పుడు వందలాది ప్రజా సంఘాలను, సంస్థల్ని, ఉద్యోగ సంఘాల్ని ఐక్యపరిచి ఉద్యమాలు రూపొందించి స్వయంగా నాయకత్వం వహించి కారం చేడు ,చుండూరు ,లచ్చుంపేట, అత్యాచార సంఘటనల్లో బాధితుల పక్షాన నిలిచి ఒకవైపు న్యాయపోరాటం, మరోవైపు గ్రామస్థాయి నుండి జాతీయస్థాయి వరకు రాజీలేని పోరాటాలు నిర్వహించిన చరిత్ర బొజ్జా తారకంకు దక్కుతుంది 27వ తేదీ శుక్రవారం ఉదయం 10:30 గంటలకు తిరుపతి ఎం.ఆర్. పల్లి నందు ఉన్న ఆర్పిఐ కార్యాలయము వద్ద ప్రముఖ కవి ,రచయిత గొడుగు చింత గోవిందయ్య అధ్యక్షతన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బొజ్జా తారకం 86వ జయంతి సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా, దక్షిణ భారత అధ్యక్షులు పి. అంజయ్య తిరుమల తిరుపతి దేవస్థానం షెడ్యూల్డుకులాలు, షెడ్యూల్ తెగల ఉద్యోగ సంఘం అధ్యక్షులు డాక్టర్:ఎం. ప్రసాదరావు సిపిఎం జిల్లా నాయకులు ఓ. వెంకటరమణ లు పాల్గొని మాట్లాడుతూ పౌరహక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులుగా బహుజన సమాజ సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ వ్యస్థాపక ప్రధాన కార్యదర్శిగా , రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా విశేషం గా సేవ చేసి ప్రజల్ని చైతన్యవంతులు చేయడానికి మహొన్నతంగా కృషి చేశారు "అన్యాయాలను ఎదిరించకపోతే అన్యాయమే రాజ్యమేలుతుందని నినదించిన గొప్ప మానవతావాది బొజ్జా తారకం

వీరి కలం నుండి పోలీసులు అరెస్టు చేస్తే ఏమి చేయాలి? కులం- వర్గం, ఉద్యోగులకు హక్కులు ఉంటాయా? నేల నాగలి మూడెద్దులు! నది పుట్టిన గొంతుక, నాలాగే గోదావరి అన్న రచనలు కవితలు బాగా ప్రాచుర్యం పొందినాయి. వీరి సంపాదకత్వంలో నలుపు నీలి జెండా పత్రికలు వెలువడినాయి. అని తెలియజేస్తూ బొజ్జా తారకం జన్మదినం యావత్తు పీడిత పేద వర్గాలకు స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బొజ్జా తారకం కాలనీ అధ్యక్షులు మేకల బాబు కాలనీ యువకులు కిషోర్, రాజేష్, హర్ష మన్మధ, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు ఏ.సుబ్రహ్మణ్యం టిఎంసి. ఓటర్ వర్క్స నాయకులు దేవరాజులు తిరుపతి బుద్ధ విహార్ కమిటీ సభ్యులు గోపాల్, మొగిలప్ప. డాక్టర్ :బి.ఆర్.అంబేద్కర్ యువజన సంఘం. నాయకులు మంగళం బాబు, వడమాలపేట హరిబాబు జీవకోన శంకర్ తదితరులు పాల్గొని ఉపన్యసించారు.

# సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, గున్యా, మరియు డయేరియల్ వ్యాధులపై ప్రత్యేక ప్రణాళిక



చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.టి.సుధారాణి మరియు ప్రోగ్రాం అధికారులతో, స్టేట్ కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శ్రీ వీరపాండ్యన్ గారు క్రింది విషయాలపై జూమ్ ద్వారా రివ్యూ చేశారు.

రాబోవు సీజన్ వర్షాకాలం కావున సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, గున్యా, మరియు డయేరియల్ వ్యాధులపై ప్రత్యేక ప్రణాళిక తో ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ఏలాంటి మరణాలు సంభవించకుండా చూడాలన్నారు. విపులంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ద ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ తప్పనిసరిగా ప్రతి ఓపి కేసుకు ఎంటర్ చేయాలన్నారు. తద్వారా వెనకటికి చికిత్స సులభం అవుతుందన్నారు. ఎన్ సి డి సర్వేనందు డాక్టర్లు ఫాలోఅప్ లు రెగ్యులర్ మానిటర్ చేస్తూ పూర్తి చేయాలన్నారు. ఎన్ సి డి సర్వేనందు తక్కువగా నమోదు చేస్తున్న వారిపై దృష్టి పెట్టి స్పీడ్ అప్ చేయాలన్నారు. హెచ్ఎమ్ఐఎస్ (హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం) నందు ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆస్పత్రుల డెలివరీలు తప్పక నమోదు చేయాలన్నారు. మాత శిశు మరణాలు రాకుండా ఉండాలంటే గర్భస్థ సమయం నుంచి అందించాల్సిన సేవలు తప్పక ఇస్తూ, హాస్పిటల్ నందు కాన్పులు, బయట కాన్పులు వెంటనే ఎస్ ఎన్ సి యు కి రిఫర్ చేసి చికిత్స చేయాలి. కాన్పులన్నీ తప్పనిసరిగా పిహెచ్సి ,సిహెచ్సి నందు చేయాలని హైరిస్క్ కేసులు మాత్రం జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు. సిజేరియన్ ఆపరేషన్ ద్వారా కాన్పులు చాలా తక్కువ ఉండాలని తెలిపారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ లేకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అబార్షన్ పై నిఘా పెట్టి ప్రణాళికతో ముందుకెళ్లాల న్నారు.ఆర్ సి హెచ్, ఐడి కి అభ ఐడి తప్పనిసరిగా 100%లింక్ చేయాలి. సికిల్ సెల్ అనీమియా ను అన్ని ఎస్.టి జనాభా నందు బ్లడ్ టెస్టింగ్స్ పూర్తి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట ప్రసాద్, డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ సుదర్శన్,,డాక్టర్ అనుష, డాక్టర్ గిరి, వేణుగోపాల్,జయరాముడు,రామ్మోహన్,శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు.

# అవకాశాలను అందిపుచ్చుకుని ఎంఎస్ఎంఈలు మరింతగా ఎదగాలి







### ఉద్యోగ కల్పనలో ఎంఎస్ఎంఈల పాత్ర అభినందనీయం

### రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్

తిరుపతి రూరల్, జూన్ 27 (మనం న్యూస్) నూతన సాంకేతికతను, అవకాశాలను అందిపుచ్చుకుని ఎంఎస్ఎంఈలు మరింతగా ఎదగాలని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రపంచ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల దినోత్సవం 2025 కార్యక్రమాన్ని శుక్రవారం తాజ్ హోటల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎస్పి సోమనాథ్, రాష్ట్ర ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకరరావు, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, రాష్ట్ర ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పోరేషన్ సిఈఓ ఎం.విశ్వ, తిరుపతి, సత్యవేడు ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, కె.ఆదిమూలం, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ లతో కలసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన సాంకేతికతను మరియు అవకాశాలను అందిపుచ్చుకుని ఎంఎస్ఎంఈ లు మరింతగా ఎదగాలన్నారు. ప్రపంచ ఎంఎస్ఎంఈ దినోత్సవాన్ని తిరుపతిలో నిర్వహిస్తున్నందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్ని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రతినిధులకు మంత్రి హృదయ పూర్వక అభినందనలు తెలియ జేశారు. జూన్ 27 వ తేదీని అంతర్జాతీయ ఏంఎస్ఎంఈ దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించిందని, ప్రపంచవ్యాప్తంగా వ్యాపారాల్లో 90% ఏంఎస్ఎంఈ లేనని, 60%-%70% ఉద్యోగాలు వీటి ద్వారా నే సృష్టించ బడుతున్నాయన్నారు. సుమారు 50% ప్రపంచ జిడిపికు ఏంఎస్ఎంఈ లేకారణమన్నారు. భారతదేశంలో 30% జీడీపీకి, 45% ఎగుమతులకు, 11 కోట్లకు పైగా ఉద్యోగాలకు ఏంఎస్ఎంఈలే వెన్నెముక అన్నారు. ఆంధ్రప్రదేశ్లో 2024%-%25 ఆర్థిక సర్వే ప్రకారం, పరిశ్రమలు రాష్ట్ర జీవిఏలో 23.17% వంతు కల్పిస్తున్నాయని, ఇందులో ఏంఎస్ఎంఈల పాత్ర అత్యంత ప్రధానమైనదన్నారు. జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న అందరికీ హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నానన్నారు. జిల్లాలో 1 లక్షా 80 వేల మందికి పైబడి ఎంఎస్ఎంఈల రంగంపై ఆధారపడి ఉన్నారన్నారు. జిల్లాలో ఆటో కాంపోనెంట్, ఇంజనీరింగ్, వ్యవసాయ ఆధారిత, ఫుడ్ ప్రాససింగ్ టెక్స్టైల్, గార్మెంట్స్, హ్యాండి క్రాఫ్ట్స్, ట్రెడిషనల్ ఆర్ట్స్, ఎలక్ట్రిక్, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు , ప్యాకేజింగ్ మరియు ప్రింటింగ్, సర్వీస్ ఆధారిత ఎంఎస్ఎంఈ రంగాలు ఉన్నాయన్నారు. ఎంప్లాయ్ మెంట్ జనరేషన్ కార్యక్రమంలో 2024-25 సంవత్సరానికి గాను 186 యూనిట్ల లక్ష్యానికి 647 యూనిట్ లను స్థాపించడం జరిగిందన్నారు. అలాగే పి.ఎం. విశ్వ కర్మ యోజన, సింగల్ విండో సిస్టం, ఎంఎస్ఎంఈ లకు క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ స్కీం, ముద్రా లోన్ లు, స్టాండ్ అప్ ఇండియా ద్వారా బ్యాంకు రుణాలు, తదితరాలను అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ తమ్మి రెడ్డి శివశంకర్ రావు మాట్లాడుతూ ఎన్నో కష్ట నష్టాలను ఎదుర్కొని పరిశ్రమలు నడుపుతున్న అందరినీ అభినందించడానికి ఈ ప్రపంచ ఎంఎస్ఎంఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. ఈ దేశంలో 6.80 కోట్ల ఎంఎస్ఎంఈల ద్వారా 11 కోట్ల ఉద్యోగాల కల్పన ఈ రంగం నుండి జరుగుతోందన్నారు. ప్రభుత్వ సలహాదారు డా.ఎస్.పి.సోమనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి దేశంలోనే రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని తాపత్రయ పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎంఎస్ఎంఈ రంగానికి సహాయం చేసేందుకు అనేక చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. ఈ రంగానికి రుణ సౌకర్యం కల్పించి వాటిని బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రతి ఇంటిలో నుండి ఒక పారిశ్రామిక వేత్త తయారు కావాలనుకోవడం ఒక గొప్ప ఆలోచన అన్నారు. తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో శ్రీసిటీ, పలు పరిశ్రమలు ఏర్పాటు చేసి ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతోందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంఎస్ఎంఈల ఏర్పాటుకు పలు ప్రోత్సాహకాలను ప్రకటించారన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నారా లోకేష్ ఎన్నికల ముందు చెప్పారని అందుకు తగ్గ విధంగానే అనేక పర్యటనలు చేసి పలు పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. సత్యవేడు శాసనసభ్యులు కె.ఆదిమూలం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పరిశ్రమల ఏర్పాటుతోనే ఆర్థిక పురోగతి దోహదపడుతుందని భావించారని తద్వారా పలు పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నారన్నారు. శ్రీసిటీలో ఎన్నో సంస్థలు తమ కార్యకలాపాలు సాగిస్తున్నాయని శ్రీసిటీ ద్వారా ఆ ప్రాంతంలోని ప్రతి ఇల్లు లబ్ధి పొందుతోందని అన్నారు.రాష్ట్ర ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పోరేషన్ సి.ఈ.ఓ. ఎం.విశ్వ స్వాగతోపన్యాసం చేస్తూ ప్రపంచ ఎంఎస్ఎంఈ దినోత్సవాన్ని తిరుపతిలో నిర్వహించడం శుభసూచకం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామిక వేత్తను తయారు చేయాలనే లక్ష్యం తో పని చేస్తోందన్నారు. 175 నియోజవర్గ కేంద్రాలలో ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేయనుందని అన్నారు. దేశ, రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తుకు ఎంఎస్ఎంఈ రంగం దోహద పడుతుందన్నారు. నేటి కార్యక్రమంలో 9 ఎంఓయులను కుదుర్చుకోవడం జరుగుతోందని అలాగే ఆర్బిఎస్ఎం ట్రాకర్ ప్రారంభిస్తు న్నామని, ర్యాంప్ ఎక్స్ప్లోనేర్ వి1 %ఉ% ఎంఎస్ఎంఈ స్కీం బుక్ ను అతిదులచే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలి

### వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి




బి ఎన్ కండ్రిగ జూన్ 27, మనం న్యూస్, స్విమ్స్ ఆధ్వర్యంలో నీర్పాకోట ఆళత్తూరు గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ జీవనశైలిలో మార్పులు చేసుకోవడం, క్యాన్సర్ పట్ల ప్రాథమిక అవగాహన కలిగి ఉండడం ద్వారా వ్యాధి బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చని బిఎన్ కండ్రిగ వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి తెలిపారు. టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో శుక్రవారం బిఎన్ కండ్రిగ పిహెచ్ సి పరిధిలోని ఎన్పి కోట, ఆళత్తూరు గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.

బిఎన్.కండ్రిగ పిహెచ్ సి పరిధిలో.జూన్ 30న గాజుల పెళ్లూరు, పుత్తేరి. గ్రామాల్లో క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో వైద్యాధికారి డాక్టర్ ఉదయకుమార్, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హరిత, డాక్టర్ చైతన్య భాను, సర్పంచులు ఎ.విద్యానాథరెడ్డి, పి.చంద్రారెడ్డి, కార్యదర్శులు జి.రవికుమార్, పెంచలయ్య, సిహెచ్ వోలు వెంకటేశ్వర్లు, ఎం.అనూష, టి.సుప్రజ, ఏఎన్ఎంలు పి.గౌరి, ఎన్.కుసుమ కుమారి, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక మొహర్రం



రాజంపేట జూన్ 27 మనం న్యూస్ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నుంచి మొహరం సంతాప దినాలు ప్రారంభం అయ్యాయి కుల మత భేదాలు చిన్న పెద్ద తేడా లేకుండా అంతా భక్తిశ్రద్ధలతో మొహరం వేడుకలను నిర్వహించుకుంటారు మతసామరస్యానికి ప్రతిగా పేర్లు నిలుస్తాయి ఇప్పటికే నిర్వహకులు పీర్ల చావిడులను శు భ్రం చేయడం విద్యుత్ దీపాల అలంకరణ పనులు నిమగ్నమయ్యారు 10 రోజులపాటు నియమ నిష్టలు హిందూ ముస్లింల ఐక్యతతో వీటిని నిర్వహిస్తారు ఉమ్మడి అన్నమయ్య కడప జిల్లాలో ఈ వేడుకలు పలు గ్రామాల్లో సందడిగా నిర్వహించుకోనున్నారు.

మొహర్రం పండుగ ఎలా వచ్చిందంటే ఇరాక్ దేశంలోని కర్బలా మైదానంలో జరిగిన యుద్ధం ఇస్లాం చరిత్రలో చివరిది హిజ్రా శకం ప్రకారం 61 హిజ్రాలో ఇరాక్ ను పాలించిన రాజు యజీద్ నిరంకుశంగా షరియత్ ఇస్లాం మత సిద్ధాంతం కు వ్యతిరేకంగా పాలన సాగించేవారు మహమ్మద్ ప్రవక్త మనవడు అయిన హుస్సేన్ యజీద్ ను ఇస్లాం స్వీకరించమని షరియత్ ప్రకారం పాలించాలని సందేశం పంపిస్తారు దానిని దుర్బుద్ధితో స్వీకరించిన యజీద్ హుస్సేన్ సైన్యాన్ని ఆహ్వానించి బంధించడానికి ప్రయత్నిస్తాడు ఈ ప్రయత్నంలో హుస్సేన్ సైన్యం యాజీద్ సైన్యంతో విరోచితంగా పోరాడుతుంది . ధర్మ ప్రచారమే లక్ష్యంగా సాగిన ఈ యుద్ధంలో ఎందరో హుస్సేన్ సైనికులు వీరమరణం పొందుతారు విరోచితంగా పోరాడుతున్న హుస్సేన్ నమాజు సమయం ఆసన్నమైందని యుద్ధ భూమిలో శత్రుపక్షం అనుమతితో నమాజు చేస్తునగా యజీద్ వెనకనుంచి హుస్సేన్ మేడను నరికి వేస్తాడు కర్బలా మైదానంలో హుస్సేన్ వీరమరణం పొందుతారు ఆయన అనుచరులు ధర్మ యుద్ధంలో యజీద్ మోసం వల్ల వీరమరణం పొందిన తర్వాత మొహరంను పదిరోజులు విషాద సంతాప దినాలు నిర్వహించుకుంటున్నారు యాజీద్ హుస్సేన్ మధ్య యుద్ధం ప్రారంభమైన రోజు నుంచి హుస్సేన్ వీరమరణం వరకు అంటే పది రోజులు పాటు ఇప్పుడు హిందూ ముస్లింలు కలిసి మొహరం పండుగను నిర్వహిస్తున్నారు.

మొహరంపండగ ఎలా మొదలు పీర్ల పండుగను పురస్కరించుకుని పది రోజులు ముందే గ్రామాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు వచ్చేనెల 5, 6, 7 వరకు మొహరం వేడుకలు నిర్వహిస్తారు ఇప్పటినుంచే పలు గ్రామాల్లో పీర్ల చావిడలో ఉ న్నటువంటి పీర్ల పెట్టెలను కిందకు దించుతారు అందులోని పీర్లను తీసి వాటి గొట్టాలను శు భ్రంగా కడిగి వస్త్రాలతో వెండి బంగారం నగలు కాగితం పూలతో అందంగా అలంకరించి పీర్ల చావీడులలో బంగ్లాలో నిలబడతారు ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళల్లో డబ్బులు మోగిస్తూ పీర్ల ను గ్రామ పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహిస్తారు పీర్ల చావీడలలో బంగ్లాల ముందు ఏర్పాటు చేసిన నిప్పుల గుండాల నుంచి పీర్లను ఎత్తుకొని తీసుకెళ్తారు చివరి మూడు రోజుల్లో పీర్లకు ధూప నైవేద్యాలు సమర్పిస్తారు కోరిన కోరికలు తీరిన వారు వెండి బంగారు కానుకలు సమర్పిస్తారు చివరి రోజు పీర్లను ఎత్తుకునే గ్రామంలో శోభాయాత్ర నిర్వహించిన అనంతరం వాటిని నిమజ్జనం చేస్తారు దీంతో పలు గ్రామాల్లో పీర్ల పండగ సందడి నెలకొంటుంది



## బంగారు తిరుచ్చి పై పద్మావతి దేవి విహారం

తిరుచానూరు, జూన్ 27 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు శుక్రవారం సాయంత్రం బంగారు తిరుచ్చి పై నాలుగు మాడా వీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. ఇందులో భాగంగా అమ్మవారిని వేకువజామున సుప్రభాతంతో మేలుకొలిపి, నిత్య కైంకర్యాలు, అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం అమ్మవారి ఉద్యానవనంలో అమ్మవారి ఉత్సవమూర్తికి శాస్త్రోక్తంగా అభిషేకం చేశారు. సాయంత్రం అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఉంజల్ సేవ నిర్వహించారు. అనంతరం విశేషాలంకరణలో విరాజిల్లుతున్న అమ్మవారు తిరుచ్చి పై తిరువీధుల్లో విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారికి కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీఈవో హరీంద్రనాథ్, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, ఏఈఓ దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, ఇన్స్పెక్టర్లు చలపతి, సుబ్బారాయుడు, సుభాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం ద్రవిడ వర్సిటీలో ఇంజనీరింగ్ కోర్సులు మంజూరు ప్రజల తరపున కృతజ్ఞతలు

### ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ , ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్





కుప్పం, 26 జూన్ మనం న్యూస్: కుప్పం ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కోర్సులు మంజూరు చేయడం పట్ల కుప్పం ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న ఈ కోర్సులు మంజూరవడం కుప్పం విద్యాభివృద్ధిలో మరో కీలక ముందడుగుగా అభివృద్ధి చెందింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారికి కుప్పం ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ విషయంపై ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం హర్షం వ్యక్తం చేస్తూ,"కుప్పం విద్యారంగ అభివృద్ధికి ఇది మైలురాయిగా నిలుస్తుంది. చాలా కాలంగా విద్యార్థులు ఎదురుచూస్తున్న ఇంజనీరింగ్ కోర్సులు ఇప్పుడు సాధ్యమవ్వడం గర్వకారణం," అని పేర్కొన్నారు


## హిందీ భాషా పరిక్షల్లో శ్రీకాళహస్తి గిరిజన గురుకుల విద్యార్థులు ప్రతిభ



శ్రీకాళహస్తి జూన్ 27, మనం న్యూస్, ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచార సభ నిర్వహించిన హిందీ భాషా పరిక్షలో %ూ.ా.ు. ఔ.=ూఎష్ఠశీశీశ్రీ శీట వఞఎవశ్రీశ్రీవఅఎవ% పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచార సభ ఫిబ్రవరిలో నిర్వహించిన పరిక్ష ఫలితాలు మంగళవారం విడుదల చేశారు. ఈ పరిక్షకు పాఠశాల నుంచి 73 మంది హాజరు కాగా ప్రథమ శ్రేణిలో ప్రవేశిక, ప్రథమ, మధ్యమ, ఉత్తమ, విశారద వరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానాచార్యులు శ్రీ. ఎన్. నాగేశ్వరావు తెలిపారు. ఎం. యోగితాబాయి, ఆర్. రేవతి, ఎం. శ్రావణి, ఎం. భార్గవి, అర్చనాంజలి బాయి, కే. పల్లవి ప్రథమ పరీక్షల్లో 93% మార్కులతో జిల్లాలో సంయుక్తంగా ప్రథమ స్థానంలో నిలిచారు. ఉత్తమ పరీక్షలలో బి. అమృత 90% మార్కులతో జిల్లాలో రెండవ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విద్యార్థుల అభినందన సమావేశంలో విద్యార్థులకు సర్టిఫికేట్లను అందజేశారు. కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయురాలు కె. విజయలక్ష్మి, ఇతర ఉపాధ్యాయులు మల్లీశ్వరి, భానుమతి, వేణు నాయుడు, నాగిరెడ్డి, జయకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హిందీ ప్రచార సభ శ్రీకాళహస్తి కేంద్ర వ్యవస్థాపకులు తాల్లపల్లి మల్లికార్జున్ నాయుడు, ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, గ్రామస్తులు మరియు తల్లిదండ్రులు హిందీ పండిట్ విజయలక్ష్మి ని అభినందించారు.

## వీనుల విందుల సౌందర్యలహరి పారాయణం

### వైష్ణవి దేవి ఆలయంలో వారాహి మాత నవరాత్రి ఉత్సవాలు




చౌడేపల్లి జూన్ 27 మనం న్యూస్: మండలంలోని పంచాయతీ కేంద్రం పుధిపట్లలో గల వైష్ణవి దేవి ఆలయంలో జరుగుతున్న వారాహిమాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజున శుక్రవారం అమ్మవారి ఆలయంలో సౌందర్యలహరి పారాయణం వీనుల విందుల జరిగింది మహిళ భక్తురాళ్ళు ఆలయం ముందు కూర్చుని సౌందర్యలహరి పారాయణం చేశారు ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకరాలు శ్రావణి ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకము ప్రత్యేక అలంకరణ నిర్వహించారు శివ విష్ణు బ్రహ్మ స్వరూపమైన అమ్మవారికి వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు పలు ప్రాంతాల నుంచి ఆలయానికి వచ్చిన భక్తులతో దేవస్థానం కిటకిటలాడింది ఆలయ నిర్మాణ కర్త వినోద్ కుమార్ రెడ్డి భక్తులకు అమ్మవారి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు వారాహి దేవి నవరాత్రులలో అమ్మవారిని దర్శించి తరించాలని నిర్వాహకులు కోరారు.

## బోయకొండలో అన్నదాన శిబిరాన్ని పరిశీలించిన గువ్వల రమేష్ రెడ్డి



చౌడేపల్లి జూన్ 27 మనం న్యూస్: శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానంలో నిర్వహించబడుతున్న ఉచిత అన్న ప్రసాద కేంద్రాన్ని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి పరిశీలించారు భక్తులకు అందించే అన్న ప్రసాదం సుచిగా రుచిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు అదేవిధంగా త్రాగునీటి సౌకర్యం కల్పించాలని పారిశుధ్యన్ని పాటించాలని ఈ సందర్భంగా వారికి సూచించారు భోజన నాణ్యత పై భక్తులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం తెలుగుదేశం పార్టీ నాయకులు బోయకొండ సుబ్బు రెడ్డి రాధా అర్జున్ రాయల్ పవన్ కుమార్ ఆలయ అధికార అర్చక సిబ్బంది పాల్గొన్నారు

## ద్విచక్ర వాహనం ఢీ .. ఒక్కరికి తీవ్ర గాయాలు...



ఎస్ఆర్ పురం జూన్ 27 మనం న్యూస్..లి ఎస్ఆర్ పురం మండలంలోని చిత్తూర్ పుత్తూరు జాతీయ రహదారి ఎస్ఆర్ పురం మండల కార్యాలయం ఆవరణము వద్ద శుక్రవారం సాయంత్రం జాతీయ రహదారిపై పుత్తూరు నుంచి చిత్తూర్ కి వెళ్తుండగా ద్విచక్ర వాహనదారుడు బోల్తా ..పరిస్థితి విషమం ఇతను చిత్తూరు చెందిన వ్యక్తిగా సమాచారం తెలిసింది. యువకుడికి తలకు తీవ్రంగా గాయాలయ్యాయి, అత్యవసర చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి అక్కడినుండి ప్రభుత్వ అంబులెన్స్ ద్వారా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు..ఎస్ఆర్ పురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

## వృద్ధుల కంటి వద్దకే రేషన్... వీరరాఘవులు.



బి ఎన్ కండ్రిగ జూన్ 27, మనం న్యూస్, మండలంలోని కారని గ్రామం నందు వృద్ధులు, వికలాంగుల ఇంటి వద్దకే రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్న డీలర్ వీరరాఘవులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేద ప్రజల సౌకర్యార్థం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది అన్నారు. అందులో భాగంగా వృద్ధులు వికలాంగులు రేషన్ షాపు వద్దకు రాలేని వారికి ఇంటి వద్దకే రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమం చేసిందన్నారు. ఇంటి వద్దకు తీసుకెళ్లి సరుకులు ఇస్తుండడంతో వృద్ధులు వికలాంగుల కళ్ళలో ఆనందం చూస్తున్నట్లు ఆయన తెలిపారు.

## అమ్మవారికి ఆషాడమాసం పూజలు ప్రారంభం



మనం న్యూస్ సదుం జూన్ 27: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండల పరిధిలోని జాంద్రపేట లో వెలసిన శ్రీ శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో శుక్రవారం నుంచి ఆషాడ మాసం పూజలు ప్రారంభించారు. ఆలయంలో ఉదయం హెూమం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి కూరగాయలతో సకంబరి అలంకరణ చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆషాడమాసంలో ప్రతిరోజు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు జక్కుల రవి తెలిపారు.

## వృద్ధులు దివ్యాంగులకు రేషన్ పంపిణీ



మనం న్యూస్ సదుం జూన్ 27: చిత్తూరు జిల్లా పుంగనూరునియోజకవర్గం సదుం మండలంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు దివ్యాంగులకు వృద్ధులకు రేషన్ పంపిణీ శుక్రవారం నుంచి సదుం మండలంలో ప్రారంభించారు. చౌక దుకాణాల డీలర్లు వారి పరిధిలోని వృద్ధులు,వికలాంగులు ఇళ్లకు వెళ్లి వారి వద్ద నుంచి వేలిముద్రలు తీసుకొని బియ్యం, చక్కెర పంపిణీ చేశారు. మొత్తం మండలంలో 2300 మందికి బియ్యాన్ని, చక్కెరను పంపిణీ చేశారు. తప్పిపోయిన వారికి ఈ రెండు రోజుల్లో పూర్తి చేస్తామని డీలర్ల సంఘం అధ్యక్షుడు హేమచంద్రారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

## ద్విచక్ర వాహనాలు డీ ఒకరికి తీవ్ర గాయాలు



రామసముద్రం, జూన్ 27 మనం న్యూస్: రామసముద్రం మండలంలోని ఎలావానెల్లూరు పంచాయతీ దాసర్లపల్లి సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం దాసర్లపల్లి సమీపంలోని ఘాటి వద్ద రెండు బైక్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాదంలో బోయ వీధికి చెందిన అశోక్ ఆచారి అనే వ్యక్తికి తీవ్ర గాయాలైనాయి. వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం రామసముద్రం ప్రభుత్వాసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అంగన్వాడీ చిన్నారులకు చేనేత బ్యాగులు



కురబలకోట , జూన్ 27, మనం న్యూస్ : రాష్ట్ర గ్రామీణ సాక్షరత ట్రస్టు ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల చిన్నారులకు బ్యాగులను అందజేస్తున్నట్లు చేనేత కార్మిక యూనియన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు గుంపు వెంకటేష్ తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం మండలంలోని చేనేతనగర్ అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు శుక్రవారం బ్యాగులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు, చేనేత కార్మికులకు సేవా దృక్పథంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. చేనేత కార్మికులకు సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జింకా వెంకటరమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. రామ్మోహన్ సహకారం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె అధ్యక్షులు అనంత ఈశ్వరయ్య, చేనేత నగర్ గుదిటి భాస్కర్, దొండ్ల నాగభూషణ, ఎన్ ఆయిషా తదితరులు పాల్గొన్నారు.

## సొంత పనులకు ప్రభుత్వ బండ్రోతులు



పుంగనూరు జూన్ 27 మనం న్యూస్ : సొంత పనుల కోసం ప్రభుత్వ ఉద్యోగులను వినియోగించుకుంటున్న వైనం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చోటుచేసుకుంది పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రి పారిశుద్ధ కార్మికులతో అధికార దాహాన్ని అడ్డుపెట్టుకొని ఏవో పని భూషణ్ తన సొంత పనులకు వినియోగించుకుంటున్నాడన్న విమర్శలు ఉన్నాయి ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ఏవో పని భూషణ్ తన కారును అక్కడ పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులతో కడిగించుకుంటున్న విధానం సోషల్ మీడియాలో హల్చల్ అయింది దీంతో ఇదేమి పాడు బుద్ధి అతనికి అంటూ సోషల్ మీడియా వేదికగా పలువురు అంటున్నారు ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ అక్కడ పనిచేస్తున్న వారితో సొంత పనులు చేయించుకోవడం పట్ల సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి

## పంచాయతీ కార్యదర్శులపై పని ఒత్తిడి

### భారం తగ్గించాలని ఎంపిడిఓ భానుప్రసాద్ కు వినతి పత్రం



రామసముద్రం, జూన్ 27 మనం న్యూస్: తమపై పని ఒత్తిడి తగ్గించాలంటూ రామసముద్రం ఎంపీడీవో భాను ప్రసాద్ కు శుక్రవారం పంచాయితీ కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు. పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ స్థాయిలో వ్యవహారాలను చూసుకుంటూనే, సచివాలయాల సిబ్బంది చేయాల్సిన పనులను కూడా ఒకే సమయంలో పర్యవేక్షణ చేయాల్సి రావడం వల్ల తీవ్ర ఒత్తిడికి గురవుతున్నామన్నారు.సదరు విషయంపై ఈనెల 28న కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండలంలో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులు పాల్గొన్నారు.



## తహసీల్దార్ నుమర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఏరుకల అధ్యక్షుడు రామకృష్ణ,

### మాల మహానాడు నాయకులు

రామసముద్రం, జులై 27 మనం న్యూస్: ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎరుకుల అధ్యక్షులు రామకృష్ణ, మాలమహానాడు నాయకులు శుక్రవారం రామసముద్రం మండల తహశీల్దార్ మహ్మద్ అజారుద్దీన్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తహశీల్దార్ కు దుష్యాలవలతో సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా రామకృష్ణ, మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ మండలంలో ఎస్టీ, ఎస్సీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని,ఎస్టీ, ఎస్సీల అభివృద్ధికి దోహదపడాలని తెలియ జేశారు.వెంటనే స్పందించిన తాహశీల్దార్ ఎస్టి, ఎస్సీల అభివృద్ధికి అన్ని రకాల సహకరిస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎరుకల అధ్యక్షుడు రామకృష్ణ, పలమనేరు డివిజనల్ మాల మహానాడు అధ్యక్షుడు శేషాద్రి, మండల మాల మహానాడు గౌరవ అధ్యక్షులు నారాయణస్వామి, ఈశ్వరప్ప,క్రిష్ణప్ప, మాల మహానాడు మండల యూత్ అధ్యక్షులు నరసింహులు, సోమశేఖర్, సిటి గంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



రామచంద్రాపురం: మండలంలోని కమ్మ కండ్రిగ గ్రామంలో ఉన్న చేకూరి నాగమ నాయుడు ఎర్రమ్మల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ లో పనిచేస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు శుక్రవారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు.. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. సునీత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ,విద్యార్థుల ప్రగతికి గణనీయంగా కృషి చేశారని, వారి సేవలను కొనియాడారు. అలాగే బదిలీపై వెళ్లిన నూతన పాఠశాలల్లో ఇదే ఉత్సాహాన్ని కనబరుస్తూ కీర్తి ప్రతిష్టలను పొందాలన్నారు. హెచ్ఎం ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల బృందం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు స్వయంప్రభ, శ్రీనివాసులు, బాలి ప్రసాద్,,జ్యోతి, విజయలక్ష్మి సుబ్రమణ్యంలను పూల మాలికలతో దుశ్శా%శ్రీ%లువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపకలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎల్.టి. ఏ జిల్లా అధ్యకులు దొడ్డ ఉమామహేశ్వర్, ఐ.వెంకటరామయ్య,రాజశేఖర్ రెడ్డి, దిలీప్ కుమార్,బ్రహ్మం,శ్రీరాములు,విశ్వనాథం,శాంతి,భార్గవి, మునిరాజ,లీలారాణి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కుప్పం లో చంద్రబాబు పర్యటన ప్రదేశాలను పరిశీలించిన అధికారులు



శాంతిపురం మండలం జూన్ 27 మనం న్యూస్: టిడిపి అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూలై 2, 3 తేదీలలో కుప్పం పర్యటించనున్న సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ, కడ పిడి మరియు పలువురు అధికారులు శాంతిపురం లో పలు ప్రదేశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు విశ్వనాథ్ నాయుడు, కార్యదర్శి నాగరాజు, ఉదయ్ కుమార్, విజయరామి రెడ్డి, చంద్రశేఖర్,బాలకృష్ణ, మరియు పలువురు మండల ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## శీ సత్యమ్మ తల్లి ఆలయ రాజగోపుర నిర్మాణానికి శంకుస్థాపన



వాల్మీకిపురం, జూన్ 27 మనం న్యూస్ : వాల్మీకిపురం మండలంలోని గండబోయినవల్లి లో స్వయంభుగా వెలసిన శ్రీ సత్యమ్మ తల్లి దేవాలయంలో కార్యనిర్వహణ కొరకు కార్యాలయం శుక్రవారం ఉదయం అట్టహాసంగా ప్రారంభమైంది. వేదపండితులు అమ్మవారి కి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ పులి సత్యనారాయణ రెడ్డి రిబ్బన్ కట్ చేసి అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కమిటీ సభ్యులకు ప్రత్యేక సీట్లు కేటాయించారు. వారికి పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించారు. రాజగోపుర నిర్మాణానికి సంబంధించిన తొలి సంతకాన్ని అధ్యక్షుడు పులి సత్యనారాయణ రెడ్డి చేశారు. అనంతరం గ్రామస్థులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కారం చేశారు. ఈ సందర్భం గా అధ్యక్షుడు మాట్లాడుతూ, “రాజగోపుర నిర్మాణానికి తమిళనాడు నిపుణులచే ద్రావిడ శైలిలో ఆధునిక పరిజ్ఞానం తో కూడిన నమూనాను రూపొందించి సాంప్రదాయ శైలిలో నిర్మించనున్నట్లు తెలిపారు. రాజగోపుర నిర్మాణం ఆలయం అభివృద్ధి తో పాటు గ్రామ అభివృద్ధికి దోహెూదపడుతుందన్నారు. గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ఐక్యంగా ఉంటూ ఆలయ అభివృద్ధి కి సహకరించాలని కోరారు.

## నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్‌లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు చురుకుగా పని చేయండి

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గ యూనిట్లే కీలకం కానున్నాయన్నారు ప్రధానంగా పేదరికం లేని సమాజం, ఉద్యోగాల కల్పన నైపుణ్యం-మానవ వనరుల అభివృద్ధి నీటి భద్రత వ్యవసాయ సాంకేతికత అంతర్జాతీయ స్థాయి రవాణా సదుపాయాలు ఇంధన వనరుల సమర్థ వినియోగం నాణ్యమైన ఉత్పత్తులు-బ్రాండింగ్ స్వచ్ఛాంధ్ర డీప్‌టెక్ విభాగాలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్దేశించారని ఈ దిశలో పయనించేందుకు ఎంపిక చేసిన సచివాలయ సిబ్బంది అత్యంత చురుకుగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు జిల్లాలో గుర్తించిన బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకుని వాళ్ల ఉన్నతికి చర్యలు తీసుకోవాలన్నారు ప్రభుత్వం సూచించిన నిర్దిష్ట లక్ష్యాలతో ముందుకు వెళ్లి అన్ని పారామీటర్లలో 15 శాతం వృద్ధి రేటు సాధించాలన్నారుప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్-2047 తీసుకొస్తే దానికి అనుబంధంగా రాష్ట్రంలో స్వర్ణాంధ్ర-2047 విజన్ రూపకల్పనకు నిరంతర కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం కింద గృహ వినియోగదారులు తమ ఇళ్ల పైకప్పుపై సోలార్ రూఫ్ టాప్ లను ఏర్పాటు చేసుకోనేలా విస్తృత అవగాహన కల్పించాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు యోగాంధ్ర కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించి విజయవంతం చేశారని కలెక్టర్ సంబంధిత అధికారులను అభినందించారు



## కే వడ్డేపల్లి పంచాయతీలో పర్యటించిన ఎమ్మెల్యే పులివర్తి నాని....

పాకాల, జూన్ 27,మనం న్యూస్:పాకాల మండలం కె.వడ్డేపల్లి పంచాయతీలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని శుక్రవారం పర్యటించారు. పంచాయతీ పరిధిలోని అమ్మగారిపల్లి గంగమ్మ తల్లి ఆలయంలో నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం గంగమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఎన్ఆర్జిఎస్ నిధులతో సుమారు 8లక్షల 50 వేల రూపాయలతో నూతన వాటర్ ప్లాంట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కె.వడ్డేపల్లి పంచాయతీలోని ప్రజలకు మంచి నీరు అందించాలని దృఢ సంకల్పంతో వాటర్ ప్లాంట్ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి, జూన్ 27 మనం న్యూస్ :జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24ఠ7 ప్రకారం నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని ఈవీఎంల గోదామును పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారుఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా రాయచోటి పట్టణం మార్కెట్ యార్డ్ లో ఉన్న ఈవీఎం గోదామును గురువారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా రాజకీయ పార్టీల సమక్షంలో గోదాము లోపల భద్రపరిచిన ఆయా ఈవీఎం యంత్రాలు బియులు సియూలువివి ప్యాట్ లను అక్కడి భద్రతా చర్యలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు అనంతరం వివిధ అంశాలలో రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన సందేహాలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు అనంతరం జిల్లా కలెక్టర్ తన చాంబర్లో వివిధ పార్టీల ప్రతినిధులతో ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనాభా పెరిగిన చోట్ల పోలింగ్ కేంద్రాలు పెంచడం పోలింగ్ కేంద్రాల మార్పులు చేర్పులు తదితర అంశాలలో సందేహాలు మరియు సూచనలను సంబంధిత ఈఆర్ఓలకు సమర్పించాలని పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె. మధుసూదన్ రావు ఆర్డిఓ ఏ. శ్రీనివాస్ తాసిల్దార్ నరసింహ కుమార్ కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారుం

## పంచాయతీ ఈవో లపై పని ఒత్తిడి తగ్గించండి.

### ఎంపిడివో భానుమూర్తి రావు కు వినతి పత్రం



కలికిరి జూన్ 27 మనం న్యూస్: తమపై పని ఒత్తిడి తగ్గించాలంటూ కలికిరి మండలంలోని 14 పంచాయతీ ల కార్యదర్శులు మూకుమ్మడిగా ఎంపీడీవో భానుమూర్తి రావు కు వినతిపత్రం అందజేశారు. స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం ఆయన ను కలిసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ లో ఇంటింటి చెత్త సేకరణ లో భాగంగా ఇంటింటికీ వెళ్లి పంచాయతీ కార్యదర్శులు ఫోటోలు తీసి ప్రభుత్వ వెబ్సైట్ లో అప్లోడ్ చేయమనడం కార్యదర్శులను అవమానించమనడమేనని పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికులు పంచాయతీ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది చేస్తున్న పనులను ఒకే సమయంలో పర్యవేక్షణ చేయాల్సి రావడం వల్ల తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నామన్నారు. తమపై పని ఒత్తిడి తగ్గించాలని వారు విన్నవించారు.

## శ్రీ పద్మావతీ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఎన్.బి.ఏ ఇన్ స్పెక్షన్



తిరుపతి(టిటిడి),జూన్ 27,మనం న్యూస్:తిరుమల తిరుపతి దేవస్థానములు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పద్మావతీ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం నేషనల్ బోర్డు అక్రిడిటేషన్ (ఎన్.బి.ఏ) ప్రతినిధులు పరిశీలన నిర్వహించారు. కళాశాలలో ఎన్.బి.ఏ పునరుద్ధరణకు న్యూఢిల్లీ నుండి ఎన్.బి.ఏ నిపుణుల బృందం కళాశాలలో ప్రయోగశాలలు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది వివరాలు, రికార్డులు, తదితర మౌళిక సదుపాయాలను పరిశీలించారు. కళాశాలలో బోధన, ల్యాబ్స్, లైబ్రరీ, బోధన తదితర అంశాలపై విద్యార్థుల నుండి ఫీడ్ బ్యాక్ సేకరించారు. గతంలో శ్రీ పద్మావతీ మహిళా పాలిటెక్నిక్ కళాశాలకు మూడేళ్ల పాటు ఎన్.బి.ఏ అనుమతి లభించింది. గడవు ముగియనుండడంతో ఎన్.బి.ఏ ప్రతినిధులు పాలిటెక్నిక్ కళాశాలలో ఇన్స్పెక్షన్ నిర్వహించారు.ఈ ఎన్.బి.ఏ ఇన్స్పెక్షన్ కు సహకరించిన టిటిడి మేనేజ్మెంట్ కు, టిటిడి విద్యాశాఖాధికారికి, కళాశాల బృందానికి ప్రిన్సిపాల్ డా. ఎం. పద్మావతమ్మ ధన్యవాదాలు తెలియజేశారు.

## కానిస్టేబుల్ ఖాజావలీ కుటుంబానికి అండగా ఉంటాం ఎస్పీ



రాయచోటి జూన్ 27 మనం న్యూస్ :భవనం మీద నుంచి కింద పడి మృతి చెందిన ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ ఖాజావలీ కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని శుక్రవారం జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు అన్నమయ్య జిల్లా లోని పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ఖాజావలీ ప్రమాదవశాత్తు భవనం మీద నుంచి కిందపడి మృతి చెందారు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు ఖాజావలీ కుటుంబాని పరామర్శించి దహన సంస్కారాల నిమిత్తం రూ. 1లక్షలు నగదును ఆయన సతీమణి మాబున్నీ కి అందజేశారు.